తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
16 డిసెంబర్ 2024
పేజీలు : 08
Follow :






# ప్రైవేటు కార్పొరేట్ విద్యను నియంత్రించాలి

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంపై దృష్టి పెట్టాలి
- ఉద్యోగులు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించిం ఆ సమస్యలను పరిష్కరించాలి
- ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి
- నైతిక విలువలతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేయాలి
- ఏస్జీటీలకు ఓటు హక్కు అవకాశం కల్పించాలి
- రంగారెడ్డి జిల్లా ఆరవ మహాసభలో టీఎస్ యూటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి..!

మెయిన్‌లో...

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంపై దృష్టి పెట్టాలని ప్రైవేట్ కార్పొరేటు విద్యను నియంత్రించాలని ఉద్యోగులు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి ఆ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలైన మంచినీరు మూత్రశాలలు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని నైతిక విలువలతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని ఎస్జిటిలకు ఓటు హక్కు అవకాశం కల్పించాలని టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో రంగారెడ్డి జిల్లా ఆరవ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర వారోత్సవాలు ఓవైపు జరుపుకుంటుంటే గ్రామీణ గిరిజన ప్రాంతాలలో నిరుపేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ప్రభుత్వ పాఠశాలలో పూర్తిగా సౌకర్యాలు లేకపోవడం వల్లనే ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలలకు విద్యార్థులు మొగ్గు చూపుతున్నారని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని అదేవిధంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎస్ ను రద్దు చేయాలని పెండింగ్ లో ఉన్న పిఆర్సి పేస్కేల్ విడుదల చేయాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యను నియంత్రించాలని కేజీబీవీ ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని వాటిపై కూడా ప్రభుత్వం దృష్టి సారించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు 317 జీవో వల్ల ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని వాటిపై ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు లేని యేడల టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

షాద్ నగర్ (జనంసాక్షి)



## పేదల పాలిట సీఎంఆర్ఎఫ్ భరోసా

**కౌన్సిలర్ కె. రామకృష్ణారెడ్డి**

**రాజేంద్రనగర్, డిసెంబర్ 14 (జనం సాక్షి) :** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు నిరుపేదలకు వరంగా మారిందని మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం నాయకులు బుద్ధోలు శ్రీరాములు సహకారంతో దరఖాస్తు చేసుకున్న చిత్రపురి కి చెందిన సత్య వేణికి రూ.20 వేల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైన చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూనే, పేదల వైద్యానికి ప్రవేశపెట్టిన సీఎంఎఫ్ఆర్ భరోసా తో నిరుపేదలు మెరుగైన వైద్యం చేయించుకుని బ్రతుకు మీద భరోసాతో బ్రతుకుతున్నారన్నారు.

## అల్వాల్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగింపు



**అల్వాల్ డిసెంబర్ 15(జనం సాక్షి):** అతి పురాతనమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఆదివారం రోజున ముగిశాయి. ఈ సందర్భంగా ప్రత్యేక హోమం, మహా పూర్ణాహుతి నిర్వహించి, చక్రస్నానం నిర్వహించారు. రాత్రి స్వామివారికి మహా పుష్పాభిషేకం నిర్వహించి ఉత్సవాలను ముగించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. వైభవంగా నిర్వహించిన ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం పుష్పాభిషేకంతో స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి ఉత్సవాలను సమర్పించారు.

# పత్రీజీ ధ్యాన మహాయాగ వేడుకలకు సర్వం సిద్ధం

**డిసెంబర్ 21 నుంచి 31 వరకు మహా పిరమిడ్‌లో సామూహిక ధ్యానం**

కడ్తాల్ డిసెంబర్ 15(జనంసాక్షి):
కడ్తాల్ మండల పరిధిలోని అన్మాస్ పల్లి మహేశ్వర మహా పిరమిడ్,లో ధ్యాన మహాయాగ వేడుకల నిర్వహణకు సర్వం సిద్ధం చేస్తున్నట్లు పిరమిడ్ స్ప్రిచ్యువల్ సొసైటీస్ మూమెంట్ ఆలిండియా కోఆర్డినేటర్ డి.మాధవి తెలిపారు.ఆదివారం మహేశ్వర మహా పిరమిడ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ,బ్రహ్మర్షి పితామహ పత్రీజీ 1990 సంవత్సరంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ ఉద్యమంను స్థాపించారని,అప్పటి నుండి వేలకొద్దీ పిరమిడ్ మాస్టర్స్ ప్రపంచ వ్యాప్తంగా ఉచిత ధ్యాన ప్రచారం మరియు శాకాహార ప్రచారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కడ్తాల్ మహేశ్వర పత్రీజీ మహా పిరమిడ్,లో ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో చివరి11,రోజులు పత్రీజీ ధ్యాన మహా యాగ నిర్వహణకు ప్రపంచం నలుమూలల నుండి వేలాది మంది ధ్యానులు కైలాసపురి వస్తారని వారికి కావలసిన వసతులతో పాటు,పత్రీజీ ధ్యాన మహా యాగం నిర్వహించటానికి విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ప్రపంచ శాంతిని కాంక్షిస్తు తలపెట్టిన ఈ అద్భుత కార్యక్రమములో ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కె.విజయభాస్కర్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యులు శ్రీరామ్, గోపాల్, హనుమంత్ రాజు, రాంబాబు, సాంబశివరావు, దామోదర్ రెడ్డి, నిర్మలాదేవి,మాధవి,లక్ష్మి,పాల్గొన్నారు.





## అంతర్జాతీయ గోల్డ్ మెడల్ విన్నర్ ని ఘనంగా సన్మానించిన మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్



**శామీర్ పేట్ (జనంసాక్షి):**మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామానికి చెందిన దివ్యాంగుడు గొనె చింటు రెడ్డి అంతర్జాతీయ పారా త్రూబాల్ పోటీ లలో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్ అతన్ని ఘనంగా సన్మానించి మాట్లాడారు. తన స్వంత ఊరు కేశవరం గ్రామానికి చెందిన చింటు రెడ్డి శారీరక వికలాంగుడు అయినా కూడా అతను తన మనో బలంతో ఎంతో కష్టపడి అంతర్జాతీయ పారా త్రూబాల్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించడం చాలా సంతోషకర విషయమని పట్టుదల ఉంటే సాధిం చల ేనిది ఏమీ ఉండదని చింటురెడ్డి నిరూ పించాడని అన్నారు, ఇతను గోల్డ్ మెడల్ సాధించడం గ్రామానికి అలాగే దేశానికే గర్వకారణ మని అన్నారు, మున్ముందు కూడా ఇతను ఇంకా అనేక విజయాలు సాధించి దేశానికి మరింత పేరు తీసుకు రావాడానికి తనవంతు కృషి చేస్తామని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బలరాం గౌడ్, మల్లేష్ యాదవ్, ఇంద్రా సెనా రెడ్డి, వెంకటేష్, యూసుఫ్, బొమ్మలపల్లి మల్లేష్, రామ స్వామి, కొమరయ్య, నరేందర్, చిత్తారీ, కృష్ణ, గ్రామస్తులు, స్నేహితులు పాల్గొన్నారు.

### కోటి 15 లక్షలుతో రెండు పార్కులు అభివృద్ధి

## కార్పొరేటరు రాగుల వెంక టేశ్వరు రెడ్డి



**ఎల్బీనగర్ డిసెంబర్ 15(జనంసాక్షి):**వనస్థలిపురం పోలీస్ స్టేషన్ బ్యాక్ సైడ్ ఉన్న హెచ్ఎండిఏ పార్క్ యుజరుసు అసోసియేషన్ ప్రెసిడెంట్ చిమ్ముల ప్రభాకర్ రెడ్డి మరియు జనరల్ సెక్రెటరీ ఏం మధుసూదన్ రెడ్డి మరియు కమిటీ మెంబర్స్ అందరూ కలిసి వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డికి సన్మానించడం జరిగింది. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తు ఈ పార్క్ డెవలప్మెంట్ కి 60 లక్షలు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించడం జరిగింది. అని తెలిపారు. పార్క్ లో సీసీ కెమెరాస్. టాయిలెట్స్ మెయింటన్స్ వాచ్ మెన్ తదితర సౌకర్యం లు కల్పిస్తాం అని వారు పేరుకొన్నారు. రాంరెడ్డి మిట్ట రామ్మోహన్ సుధాకర్ రెడ్డి యోగ బ్యాచ్ పాల్గొన్నారు.. అలాగే రైతు బజార్ దగ్గర పార్కు లో 55 లక్షలు తో మోడీఫకేషన్ చేయబోతున్నట్లు రాగుల వెంకటేశ్వర్ రెడ్డి పేరుకొన్నారు. ఇక్కడ సీసీ కెమెరాస్ టాయిలెట్స్ మెయింటన్స్ చేపిస్తా నని వారు పేరుకొన్నారు. వారికీ యోగ అసోసియేషన్ నాయకులు శ్రీనివాస్ శంకర్ షట్టిల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ నాయకులు సత్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భవాని నగర్‌లో మౌలిక వసతులు కల్పించండి

**మల్కాజిగిరి,డిసెంబర్15(జనంసాక్షి):**గౌతమ్ నగర్ డివిజన్ లోని భవాని నగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు ఎమ్మెల్యేను కోరారు. భవాని సంక్షేమ సంఘం సభ్యులు కాలనీలో స్థానిక సమస్యలపై ఏర్పాటుచేసిన సమా వేశానికి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు . ఈ సందర్భంగా భవాని నగర్ కాలనీలో బోరు వాటర్ తో పాటు మంచి నీటి సమస్య, రోడ్లు, డ్రైనే జీ ఇతర మౌలిక వసతులు కల్పించాలని వారి దృష్టికి తీసుకువెళ్లి వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కార్పొరేటర్ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని భవాని నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, భవాని నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



### మారుమూల గ్రామాల్లో పుట్టి పెరిగి బడుగు బలహీన వర్గాల

## కోసం ఉద్యమించిన బీసీ సూర్యునికి దక్కిన అరుదైన గౌరవం

- ఆంధ్రప్రదేశ్ నుండి బిజెపి తరపున రాజ్యసభకు ఎంపికైన ఆర్ కృష్ణయ్య
- మర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ డి లక్ష్మయ్య



**మోమిన్ పేట, డిసెంబర్ 15 (జనంసాక్షి):**మారుమూల గ్రామాల్లో పుట్టి పెరిగి బడుగు బలహీన వర్గాల ఉన్నత విద్యపై ఉద్యమించిన బీసీల దైవమైన సూర్యునికి అరుదైన గౌరవం దక్కింది వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండల పరిధిలోని రాళ్లగుడపల్లిలో ఉదయించిన ఉద్యమకారులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యకు ఆంధ్రప్రదేశ్ బిజెపి పెద్దల సభకు ఎంపిక చేసింది విద్యార్థుల కోసం అనేక పోరాటాలు చేసి బీసీల హక్కుల సాధన కోసం గల్లీ ఢిల్లీ వరకు ఉద్యమాలు చేసి బీసీ విద్యార్థుల హక్కులను సాధించిన ఘనత ఆర్ కృష్ణయ్య ది ఈయనకు గతంలో వైయస్సార్ ప్రభుత్వం రాజ్యసభకు ఎంపిక చేస్తే రాజీనామా చేసి మళ్లీ బిజెపి తరపున రెండవసారి రాజ్యసభకు ఎంపికయ్యారు ఈ సందర్భంగా మర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ డి లక్ష్మయ్య హర్షం వ్యక్తం చేస్తూ తన అనుచరులతో కలిసి ఆయనకు సన్మానం చేశారు ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు మోమిన్ పేట మండల వాసికి అరుదైన గౌరవం దక్కడంతో మండలంలోని ప్రజా ప్రతినిధులు ఇతర పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఉదయం నుండి ఆయన ఇంటి వద్ద ప్రతి ఒక్కరూ కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుడు త్యాగ రమేష్ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు సి రాజేందర్ మాజీ సర్పంచ్ పుణ్యమ్మ చందర్ నాయక్ డి నారాయణ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పరిపల్లి ఆర్ కే గోడౌన్‌లో అగ్ని ప్రమాదం



**శామీర్‌పేట్, (జనంసాక్షి) :**ఉప్పరపల్లిలోని పెద్ద మ్మ గుడి వద్ద గల ఆర్ కే గోడౌన్‌లో అగ్ని ప్రమాదం జరిగిందని సమాచారం తెలుసు కున్న శామీర్ పేట్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి విచారించగా అక్కడ పని చేసే లేబర్ ఉండే గదిలో షాట్ సర్క్యూట్ జరిగి మంటలు వచ్చి గోడౌన్‌లోని కార్పెట్స్ అంటుకొని మంటలు పెరిగినట్లు గుర్తించారు . ఆ సమయంలో లేబర్ గదిలో ఎవరూ లేరు. కొద్ది దూరంలో ఉన్న సూపర్వైజర్ విశాల్ చూసి పోలీసులకు మరియు ఫైర్ సిబ్బందికి తెలియజేశారు . ఈ సంఘటనలో 3నుండి 4 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. ఎవరికి గాయాలు కాలేదు. షామీర్పేట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### స్థానిక సంస్థల్లో సత్తా చాటుదాం

## అభివృద్ధికి పాటు పాడుదాం

- వికారాబాద్ నియోజకవర్గ, బిజెపి పార్టీ కోఆర్డినేటర్ జిల్లా దిశా కమిటీ మెంబెర్ వడ్ల నందు



**కోట్ పల్లి, డిసెంబర్15(జనంసాక్షి):** ఈరోజు వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోట్ పల్లి మండలం జిన్నారం గ్రామంలో వికారాబాద్‌నియోజకవర్గ, బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ మెంబెర్ "వడ్ల నందు", కోట్ పల్లి మండల ఎన్నికల అధికారి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో 271 బూత్ అధ్యక్షులుగా బి సాయి కుమార్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ యం. బందయ్య, మండల ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, సీనియర్ నాయకులు శివకుమార్, మాజీ ఎంపీటీసీ శరణ రెడ్డి, రాములు, బీజేవైఎం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాంపూర్ బూత్ కమిటీ అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ నగరులో నుతన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన

- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, డిసెంబర్15 (జనంసాక్షి) నియోజకవర్గంలోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ కాలనీ నందు నూతనంగా నిర్మించిన కమ్యూనిటి హాల్‌ను ముఖ్య అతిధిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డిపాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా కాలనీవాసులు .మా యొక్క కాలనీ అభివృద్ధికి వారు ఎంతో సహాయసహకారాలు అందించారని అని తెలిపారు. అలాగే ఇట్టి కమ్యూనిటి హాల్ చుట్టూ నూతనంగా కంపాండ్ వాల్, సీ.సీ.బెడ్ , స్ట్రామ్ వాటర్ నీరు పోవడానికి ట్రంక్ లైన్ నిర్మించాలని, త్రీ ఫేస్ కరెంటు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా మీరు ఆడిగిన సమస్యలు దశలవారీగా పరిష్కారం చేయడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే గతంలో చిన్నపాటి వర్షానికి కాలనీలు మొత్తం వరదనీటితో మునగడం జరిగేది అని. ప్రస్తుతం అట్టి సమస్యలు లేవని నూతన బాక్స డ్రైన్స్ నిర్మాణం చేపట్టి ముంపు సమస్యల నుంచి విముక్తి చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,సుమన్ గౌడ్,అనిల్ చౌదరి,మాధవరం నర్సింగ్ రావు,గంగం శివశంకర్,ముద్దగోని సతీష్ గౌడ్,జగమోహన్ ,పోగుల రాంబాబు, కాజా శ్రీనివాస్, కుంచాల రాంబాబు, సంతోష్, అమర్థ్య ,పంది కృష్ణా, శ్రీశైలం, జగన్మోహన్ రావు, నందిరాజు లక్ష్మీనారాయణ , హనుమంతరావు ,శేఖర్ , రవి ,కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి,ఉపాదక్షులు నర్సింహారెడ్డి, కోశాధికారి లక్ష్మీనారాయణ,రాంబాబు,ప్రభాకర్ రావు,అరిఫ్,శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయానికి లక్ష రూపాయలు విరాళంగా అందజేసిన దేపల్లి అశోక్ గౌడ్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి డిసెంబర్ 15 (జనంసాక్షి):** అయ్యప్ప స్వామి దేవాలయ పునర్నిర్మాణం కోసం నందిగామ అయ్యప్ప దేవాలయానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్ ఒక లక్ష రూపాయలు విరాళంగా గిరీష్ సతీష్ నాయర్ గురు స్వామికి ఆదివారం అందజేశారు. శ్రీ గిరీషన్ సతీషన్ నాయర్ గురుస్వామి చేతులమీదుగా దేపల్లి అశోక్ గౌడ్ దంపతులను,కుమారుడు దేపల్లి ఉత్తేజ్ గౌడ్ లను శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణంలో నా వంతు సహకారం అందించడాన్ని ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు జిల్లెళ్ల బాల్ రెడ్డి, బాతుక లక్ష్మయ్య యాదవ్, బంటారం దర్శన్ గౌడ్, వావిలాల హరి జీవన్, ఎదిర శ్రీకాంత్ గౌడ్, నవాబ్ పేట్ శేఖర్ గౌడ్, నరసింహులు గౌడ్, నారాయణ గౌడ్, తుమ్మల నరసింహులు యాదవ్, బాంట్రపు జంగయ్య గౌడ్, లక్ష్మణ్, చించేటి కృష్ణ గౌడ్, నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసి చైర్మన్‌కు ఘన సన్మానం

- ఆనందం వ్యక్తం చేసిన మక్తమాదారం గ్రామ ప్రజలు
- రైతుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా
- ఏఎంసి చైర్మన్ యాటగీత నరసింహ్మా ముదిరాజ్



**కల్వాల్ డిసెంబర్15(జనంసాక్షి):**ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్,గా యాటగీతా నరసింహ్మా ముదిరాజ్,ను ప్రభుత్వం నియమించిన సంద ర్భంగా మక్త మాదారం గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఏఎంసీ చైర్మన్,ను శాలువా గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భ ంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ మీ అందరి ప్రేమ అభిమానాలే మమ్మల్ని ఈ స్థాయిలో నిలబెట్టిందని అందుకు గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటామని అన్నారు.మాకు వచ్చిన ఈ పదవి మీ అందరి దని,పదవికి వన్నె తెచ్చేలా రైతు సమస్యల పరిష్కారానికై నిరంతర కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ డైరక్టర్ నరసింహా గౌడ్,కిసాన్ సేల్ మండల అధ్యక్షులు బాల్ రాజ్,మాజీ సర్పంచ్ సులోచన సాయి,మాజీ ఎంపీటీసీ మంజుల చంద్రమౌళి, తాలూకా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శాబుద్దీన్,బొద్దు కృష్ణ,మర్ల చెన్నయ్య,శేషగారి నారాయణ,అరకోట కృష్ణయ్య,జగిలి,గణేష్, ఎం శ్రీను,యాదగిరి,మహేష్,యాదయ్,చంద్రయ్య,రాజేందర్,బోల్గం నరేష్ గౌడ్,యూసఫ్,నాసిరోద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

### సమాజంలో ప్రతి ఒక్కరూ దైవ చింతన

# కలిగి ఉంటే మనసు ప్రశాంతంగా ఉంటుంది

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**నవాబుపేట, డిసెంబర్ 15 (జనంసాక్షి):**సమాజంలో ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉంటే మనసు ప్రశాంతంగా ఉంటుందని భగవం తుని సన్నిధి లోనే రోజు కొంత సమయం కేటాయించి దర్శనం చేసు కోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు ఆదివారం వికారాబాద్ జిల్లాలోని నవాబుపేట్ మండలం ఎల్లకొండ మహేఖాన్ గుడా గ్రామ శివారులో ఉన్న సాయి దామం శ్రీ సాయిబాబా తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నచేవెళ్ల శాసనసభ్యులు కాలే యాద య్య తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి పడిపూజ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా సింగ్ నాయక్ పిఎసిఎస్ చైర్మన్ రాంరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ సీని యర్ నాయకులు కందాడ నాగిరెడ్డి తిట్టేపు మల్లారెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ బల్వంత రెడ్డి సాయి దామం ఆశ్రమ కమిటీ చైర్మన్ సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు రావు గారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో తృతీయ వార్షికోత్సవానికి హాజరైన ప్రముఖులకు ఘనంగా సన్మాని ంచి తీర్థ ప్రసాదాలు అందజేశారు, గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొ న్నారు.

## తెలంగాణ ఓలంపిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మల్లారెడ్డికి ఘన సన్మానం

- అనుమగల్ జాయింట్ యాక్షన్ కమిటీ సర్వసభ్య సమావేశం



**హయత్ నగర్, డిసెంబర్ 15 (జనంసాక్షి):**హయత్ నగర్ డివిజన్ పరిధిలోని అనుమగల్ జాయింట్ యాక్షన్ కమిటి సర్వసభ్య సమావే శంలో తెలంగాణ ఓలంపిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మల్లారె డ్డికి 12 కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు ఘన సన్మానం చేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుల సూచన మేరకు కమిటీ ని బలోపేతం చేయటంతో పాటు వివిధ కాలనీల సమస్యలపై కార్యాచ రణ రూపొందించారు. తిరుమల హౌసింగ్ కాలనీలో నిర్మించనున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శ్రీనివాస వెంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణమునకు అన్ని కాలనీల సభ్యుల సహాయ, సహకారం అందిం చాలని తీర్మానం చేశారు. దీనిలో భాగముగా మల్లారెడ్డి ఆలయ నిర్మా ణ బ్రోచర్ ఆవిష్కరించారు. ఆలయ నిర్మాణము, స్లాబ్ కు అయ్యే ఖ ర్చు అంతా దాదాపుగా 3,00,000 రూపాయలను తానే ఇస్తానని మల్లారెడ్డి ప్రకటించారు. నర్సయ్య సర్కిల్ ఇన్స్పెక్టర్ 51000/- రూపాయల విరాళము ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తిరుమల హౌసింగ్ కాలనీ సొసైటీ అధ్యక్షుడు దేవోజీ నాయక్, జనరల్ సెక్రటరీ మాదగోని రమేష్, ఆలయ అధ్యక్షులు కొల శ్రీనివాస్, జాయింట్ యా క్షన్ కమిటీ సభ్యులు వీరాస్వామి, వీరభద్రరెడ్డి, పి. శ్రీనివాస్, వెంక టరెడ్డి, వీరబాబు, రవీందర్ రెడ్డి, రాములు, ఉపేందర్ రెడ్డి, వెంకట నర్సయ్య, వెంకట రామయ్య, పుల్లారావు, చంద్ర శేకర్ రెడ్డి, నర్సింహా చారీ, సూర్య నాయక్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### మార్నింగ్ వాక్‌లో కాలనీవాసులతో ముచ్చటించిన కార్పొరేటర్



**హయత్ నగర్, డిసెంబర్ 15 (జనంసాక్షి):**హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మార్నింగ్ వాక్‌లో భాగంగా డివిజన్లోని అరుణోదయ కాలనీలో పర్యటించారు. కాలనీవాసు ల తో కలిసి వారి యొక్క సమస్యలు, కాలనీలో చేపట్టవలసిన అభి వృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్, మధు, శ్యామ్, హేమంత్, చిన్ను, తదితరులు పాల్గొన్నారు.

### కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి



**కొడంగల్ ,డిసెంబర్ 15 (జనంసాక్షి):** కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశా ల రెగ్యులర్ ప్రిన్సిపల్‌గా డాక్టర్ బి. శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం భాధ్యత లు స్వీకరించారు.షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న పదోన్నతిపై ఇక్కడ నియమితుల య్యారు.తాను వికారాబాద్ జిల్లాకే చెందిన వాడినని, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సేవచేసే అవకాశం లభించడం తన అదృష్టమన్నారు. కళాశాల అభివృద్ధికి శాయ శక్తులా కృషి చేస్తానని అయన తెలియ జేశా రు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం ఆయనను పూవుల మాల శాలువాతో సన్మానించి సాదరంగా ఆహ్వానించారు.

### శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయం నూతన అధ్యక్షుని ఎన్నిక



**రాజేంద్రనగర్,డిసెంబర్15(జనంసాక్షి):** హైదరగూడా అత్తాపూర్ లోని శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయ నూతన కమిటీ అధ్య క్షునిగా బర్ల జంగయ్య ను, కోశాధికారిగా పోతిగంటి మహేందర్‌ను ఆదివారం దేవాలయ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటే దేవాలయ అభివృద్ధికి వివిధ ఉత్స వాల సమ యంలో తీసుకొని నిర్ణయాలపై కలిసికట్టుగా అందరి సలాలు తీసుకొని ముందుకు సాగుతా మన్నారు.అనంతరం నూతన కమిటీ సభ్యులు ఆయన ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో ఏఅశోక్,పి. శంకర్, ఏ. దశరథ్, జై.యాదగిరి,ఆర్. సదానంద్,ఎ. సతీష్ పాల్గొన్నారు.

## కర్షక రత్న అవార్డు అందుకున్న చైర్మెన్ పెంటయ్యగౌడ్



**చేవెళ్ల,డిసెంబరు 15 (జనంసాక్షి):** చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గడ్డమిది వెంటయ్యగౌడ్కు కర్షక రత్న అవార్డు వరించింది. ఈ మేరకు ఆదివారం దేశ రాజాధాని ఢిల్లీలో జరిగిన బహుజన సాహిత్య అకాడమి 17వ నేషనల్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో భాగంగా సాహిత్య అకాడవి జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్, సుబ్రమణియన్ తదితరుల చేతులు మీదుగా వెంటయ్య గౌడ్ కు అవార్డును ప్రదానం చేశారు. అయితే ఈ అవార్డు రావడం తనకు మరింత భాద్యతను పెంచడంతో పాటు చాలా సంతోషంగా ఉందని మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్ స్పష్టం చేశారు. అయితే కర్షక రత్న అవార్డు రావడం పట్ల మండల ప్రజలు, ఆయా పార్టీల నాయకులు చైర్మెన్ పెంటయ్యగౌడ్కు అభినందనలు తెలిపారు. అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య ఆకాడమి నిర్వహకులు ప్రతి సంవత్సరం ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డులను అందజయడం జరుగుతుందని ఆకాడమీ అధ్యక్షుడు రాధా కృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా రాష్ట్రాల అధ్యక్షులు మన్వీర్ సింగ్, యంయం గౌతమ్ తదితరులు ఉన్నారు.

# సీనియర్ ప్రెస్ ఫోటోగ్రాఫర్ భార్య మృతి

- మైనంపల్లి పరామర్శ



**అల్వాల్ డిసెంబర్ 15(జనంసాక్షి):**అల్వాల్ ప్రాంతానికి చెందిన సీనియర్ ప్రెస్ ఫోటోగ్రాఫర్ నరసింహా గౌడ్ సతీమణి మాటూరి నాగమణి, అనారోగ్యం కారణంగా నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. ఆమె అంత్యక్రియలు స్వగృహం వద్ద లోతుకుంటలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్ర మానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాజరై, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సాను భూతిని వ్యక్తం చేశారు. నరసింహా ప్రెస్ ఫోటోగ్రాఫీ రంగంలో చాలా మంది స్నేహితులను కలిగి ఉండటంతో పలువురు ఫోటోగ్రాఫర్లు, జర్నలిస్టులు ఈ అంత్యక్రియలకు హాజరై తన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### సమస్యలు పరిష్కరించేలా

## ఎఫ్‌ఏసిఆర్డబ్ల్యూఏ జనరల్ బాడీ సమావేశం



**రాజేంద్రనగర్, డిసెంబర్15(జనంసాక్షి):**ఎఫ్ఏసిఆర్డబ్ల్యూఏ 2వ జనరల్ బాడీ సమావేశం ఆదివారం తిరుమల హిల్స్ కాలనీలో అల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ పి.అవినాష్ ఆధ్వర్యంలో జరిగింది. మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో పెండింగ్ పనులు, చేపట్ట వలసిన అభివృద్ధి పనులపై వివిధ కాలనీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు అసోసియేషన్ సభ్యులు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు వేగవంతంగా పరిష్కారం కోసం చైర్మన్ నరేందర్, కమిషనర్ ప్రదీప్ కుమార్ ల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పూర్తి చేసి సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలని సమావేశం లో చర్చించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి బాబు రావు, ఈసీ సభ్యులు పాల్గొన్నారు.